# పథకాల అమలుకు
# ప్రజల పక్షాన నిబడతాం..

- ఆందోళన చెందొద్దు.. అందరికీ అవకాశం ఉంటుంది
- ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రజా పాలన కార్యక్రమం
- 20వేల దరఖాస్తులు ప్రతి ఇంటికి అందజేశాం..
- ప్రజల సంక్షేమం.. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం..
- కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి
- మున్సిపాలిటీ పరిధిలోని 35, 31, 19, 15, 11, 3వ వార్డుల్లో విస్తృత పర్యటన
- స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రజా పాలన తీరును పరిశీలించిన చైర్‌పర్సన్

## అర్హులందరూ దరఖాస్తు చేసుకోండి..



**కొత్తగూడెం, జనవరి03(కెరటం ప్రతినిధి)**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో డిసెంబర్ 28 నుంచి కొనసాగుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని, ఎవ్వరూ ఆందోళన చెందొద్దని, పథకాలకు అందరికీ అవకాశం ఉంటుందని, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతోందని, ఇప్పటి వరకు దాదాపు 20వేల దరఖాస్తులు ప్రతి ఇంటికి అందజేశామని, ప్రజల సంక్షేమం.. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని, పథకాల అమలు కోసం ప్రజల పక్షాల నిబడతామని, పథకాలను త్వరితగతిన అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35, 31, 19, 15, 11, 3వ వార్డుల్లో కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి బుధవారం విస్తృతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ప్రజా పాలన అమలు చేస్తున్న తీరును స్థానిక వార్డ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను, హెల్ప్ డెస్క్‌లను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని అందుకు తగిన పరిష్కారాలను అందించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులందరికీ అందజేయాలన్న సంకల్పంతో ప్రతి ఇంటికీ దరఖాస్తులు అందజేశామని, కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందుండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ప్రతి వార్డులో రెండు రోజుల పాటు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. టెంట్లు, తాగునీరు, అత్యవసర వైద్య సహాయానికి వైద్య బృందం, ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ సిబ్బందితో పాటు కార్యక్రమాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని సైతం కేటాయించి స్థానిక కౌన్సిలర్లచే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రజా పాలనలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులపై ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. పథకాల అమలులో జాప్యం చేస్తే వాటిని అమలు చేసేందుకు ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ.. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి కొత్తగూడెం మున్సిపాలిటీ అబివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని, లేనిపక్షంలో ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలందరూ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేయనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గ్రామసభ మొదలైనప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని, ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజలుతమ దరఖాస్తులను అందజేయాలని చెప్పారు. జనవరి 6 వరకు మున్సిపల్ వార్డుల్లో కార్యక్రమం జరుగుతుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ బండారి రుక్మందర్, 31వ వార్డు కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు, 19వ వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు, 15వ వార్డు కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, 11వ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను, 3వ వార్డు కౌన్సిలర్ పరమేష్ యాదవ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, అంగన్‌వాడీలు, ఆర్‌పిలు, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### మహిళకు అస్వస్థత.. తక్షణం స్పందించి
### సపర్యలు చేసిన చైర్‌పర్సన్..

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ తీరును కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విస్తృతంగా పర్యవేక్షణ చేశారు. దీనిలో భాగంగా 35వ వార్డులో పర్యటిస్తున్న తరుణంలో ఓ మహిళ అస్వస్థతకు గురైంది. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పక్కనే ఉన్న మెడిక సిబ్బందిని పిలిచి ఓఆర్ఎస్ ప్యాకెట్ తాగించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభ్యుత్వాస్పత్రికి తరలించారు. కాగా అస్వస్థతకు గురైన మహిళను వెంటనే ఆస్పత్రికి తరలించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని పలువురి ప్రముఖులు, స్థానిక ప్రజలు ప్రశంసించారు.





## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా
# సావిత్రిబాయి పూలే జయంతి



**కొత్తగూడెం, జనవరి03(కెరటం ప్రతినిధి)**
దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త మాతా సావిత్రిబాయి పూలే అని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఎదుట ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ కుల,మత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని నమ్మిన సావిత్రిబాయి పూలే భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పీడిత ప్రజలు ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం ఉద్యమ కారిణి అని కొనియాడారు.సావిత్రిబాయి పూలే లక్ష్యాలు, ఆశయాల్ని అచరించాలనుకునే ప్రతి ఒక్కరూ ఆమె జీవితాన్ని అధ్యయనం చేయాలని,దేశానికి మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలేనని చాటి చెప్పాలన్నారు. నేటి యువత ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి, మాలోత్ వీరు నాయక్, అల్లకొండ శరత్, పద్మిని, కమిలి తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానం లోపాల పుట్ట

- ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నూతన విద్యా విధానంపై సదస్సు



**పాల్వంచ, జనవరి03(కెరటం ప్రతినిధి)**

కొత్త విధానాల పేరుతో పాత సంస్కృతికి స్వస్తి పలుకుతున్న కేంద్ర ప్రభుత్వ తీరుని అభ్యంతరకరమని. నేటితరం విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కొత్త విధానాలను అమలు చేయాల్సింది పోయి నూతన విద్యా విధానం పేరుతో అనాగరిక చర్యలను తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యా విధానాన్ని విద్యార్థి లోకం తిప్పి కొట్టాలని ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్ అన్నారు. బుధవారం న్యూ చతన్య కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరక అజిత్ అద్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న విద్యా విధానాలు విద్యార్థులకు భవిష్యత్తును నిర్దేశించే విధంగా ఉండాలి తప్ప వాళ్ళ కాళ్ళకు సంకెళ్లుగా మారకూడదని పేర్కొన్నారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి అంతకంటే అనాగరిక విధానాన్ని విద్యార్థులకు బోధించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న నేటి రోజుల్లో విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని నూతన విద్యా విధానాన్ని అమలు పరచాల్సి ఉండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా విధానం పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని ఆరోపించారు. నూతన విద్యా విధానం అంటూ కొత్త పేరుతో విద్యార్థులను మోసం చేసే ఈ చర్యలకు కేంద్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం కంటే పాత విధానమే ఎంతో మేలైనదిగా ఉందని స్పష్టం చేశారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని విరమించుకొని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమా లకు విద్యార్థులందరూ శ్రీకారం చుట్టాల్సిన ఆవశ్య కత ఏర్పడుతుందని హెచ్చరించారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని కలలు కంటున్నా ప్రధాని నరేంద్ర మోడీ నూతన విద్యా విధానంలో సవరణలు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే విద్యార్థి లోకం తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మోట రాజు, కళ్యాణ్, వంశీ, కృష్ణ, లక్ష్మి, ప్రియాంక, రమ్య, శేఖర్, రవి, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.








## జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి రండి..!!

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్

**కొత్తగూడెం, జనవరి03(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి పట్టు వస్త్రాన్ని ఆయనకు అందచేశారు .ఈసందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతూ.. జిల్లా కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో ఆహ్లాదకర వాతావ రణంలో ప్రకాశం స్టేడియం మెయిన్ గేట్ ఎదురుగా జిల్లా కోర్టు ప్రక్కన భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయబడిం దని కిషన్ రెడ్డికి తెలియచేసినట్టు తెలిపారు.. కార్యాలయ ప్రారంభోత్సవము కిషన్ రెడ్డి చేతులమీదుగా జరగాలని జిల్లా కార్యకర్తలు కోరుకుంటున్నారని వారికి తెలి పారు. దీనికి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్టు రంగాకిరణ్ తెలిపారు. త్వరలో జరగబోయే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని రంగాకిరణ్ పిలుపునిచ్చారు.

## సింగరేణి సీఎండి బలరాంకు అభినందనలు తెలిపిన చైర్‌పర్సన్ దంపతులు

**కొత్తగూడెం, జనవరి03(కెరటం ప్రతినిధి)**





సింగరేణిలో సమర్ధవంతమైన అధికారిగా పేరు గాంచిన డైరెక్టర్ (పా) ఎన్.బలరాం ఐఆర్ఎస్‌కు సంస్థలోని అత్యున్నత స్థానమైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. సింగరేణి సీఎండిగా నియామకం కావడం పట్ల బలరాం ఐఆర్ఎస్‌కు కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ దంపతులు అభినందనలు తెలిపారు. గత ఐదేళ్లుగా సంస్థలోని వివిధ విభాగాలకు డైరెక్టర్‌గా సమర్థవంతమైన సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందిన బలరాం ఐఆర్ఎస్‌కు అత్యున్నతి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. కార్మిక లోకానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేయాలని, సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.



## పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం లీగల్, జనవరి03(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో బుధవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) ముద్రించిన పాకెట్ క్యాలండర్‌ను ఆవిష్కరించి న్యాయవాదులకు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, సీనియర్ న్యాయవాదులు వీ.సురేష్ బాబు, ఆర్.వెంకటరత్నం, కటకం పుల్లయ్య, వై.ఉదయ భాస్కర్, వీ. పురుషోత్తం రావు, వై. బాబు రావు, జీవికే మనోహర్, జలసూత్రం శివరామ్ ప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాద్ రావు, ఐలు జిల్లా నాయకులు కిలారు పురుషోత్తం రావు,గడదేసి కాంతయ్య,ఆరకాల రవి కుమార్, పిట్టల రామారావు, దేవదాస్, అంబటి రమేష్, నర్సింహాచారి, తెల్లబోయిన రమేష్, ఐ.రవి, శివకుమార్ పాల్గొన్నారు.